# వైభవం..ఉరిమళ్ల పౌండేషన్ వార్షికోత్సవం





**కెరటం న్యూస్, ఖమ్మం బ్యూరో**

ఖమ్మంలోని ప్రముఖ సాహిత్య సంస్థ వురిమళ్ల ఫౌండేషన్ 7వ వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం మంచికంటి మీటింగ్ హాల్‌లో వైభవంగా జరిగింది. నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో బహుమతులకు ఎంపికైన కథల, కవితల పుస్తకాన్ని, బాల కవులు రాసిన కథలు, కవితలతో రూపొందిన సంకలనాన్ని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి, ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ వురిమళ్ల సునంద చేస్తున్న సాహిత్య సేవ అభినందనీయమని, అద్వితీయమని పేర్కొన్నారు. ఏడేళ్లుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వర్ధమాన రచయితలతో పాటు, బాల కవులను, కథకులనూ పోత్సహించడం అభినందించదగ్గ విజయమని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ కవులు రవిమారుత్, ఆనందాచారి, పుప్పాలకృష్ణమూర్తి, ప్రముఖ రచయిత్రులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి, విశ్మైక ప్రసంగిస్తూ వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు చేస్తున్న సేవలను కొనియాడారు. వురిమళ్ల పౌండేషన్ ఉద్దేశ్యాన్ని, లక్ష్యాలను వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద వివరించారు. కథల, కవితల పుస్తకాన్ని అక్షరాల తోవ నిర్వాహకులు రాచమళ్ల ఉపేందర్ సమీక్షించారు. తొలుత తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో సభ ప్రారంభమైంది.





**- పురస్కారాలు ప్రదానం-**

ప్రతి ఏటా అందచేస్తున్న భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ప్రముఖ రచయిత మాల్యశ్రీకి అతిథుల చేతుల మీదుగా అందచేసి సన్మానించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన కథకులకు, కవులకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఆ తర్వాత బాలసాహిత్యంలో రాణించి పోటీల్లో విజేతలకు బాల కవులకు, కథలకు సన్మానం చేశారు. అనంతరం విజేతలు తమ స్పందనలు తెలిపారు. ఈ సభకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కవులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, కవయిత్రి తాళ్ళూరి లక్ష్మీ, కవులు దేవేంద్ర, కన్నెగంటి వెంకటయ్య, సయ్యద్ షఫీ, పోతగాని సత్యనారాయణ, కొత్తపల్లి శేషు, కపిల రాంకుమార్, కంచర్ల శ్రీనివాస్, మేడగాని శేషగిరి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఐనాల సైదులు, కోంద్రు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.